# ది.30.06.2023న జరిగిన బ్యాంకు మహాజన సభ సమావేశము నందు కావించిన తీర్మానములు

**విషయము నెం. 1 :-**

2022-23 సం॥నకు బ్యాంకు యొక్క "113" వ వార్షిక నివేదికను ఆమోదించుట గురించి.

**తీర్మానము నెం. 1:-** ఆమోదించుచూ తీర్మానించడమైనది.

**విషయము నెం. 2 :-**

2022-23 సం॥నకు బ్యాంకు యొక్క ఆడిట్ సర్టిఫికెట్, లాభ నష్టముల పట్టిక మరియు ఆస్థి అప్పుల పట్టికను ఆమోదించుట గురించి.

**తీర్మానము నెం. 2:-**

2022-23 సం॥నకు మెస్సర్స్ యం.జి.ఆర్. అండ్ కో, భీమవరం వారిచే ది.23.05.2023న జారీచేయబడిన బ్యాంకు యొక్క ఆడిట్ సర్టిఫికెట్, జమా ఖర్చుల పట్టిక, లాభ నష్టముల పట్టిక మరియు ఆస్థి అప్పుల పట్టికను ఆమోదించుచూ తీర్మానించడమైనది.

**విషయము నెం. 3 :-**

**లాభాల పంపిణీ 2022-23:**

2022-23 సంవత్సరమునకు ఆడిట్ రిపోర్టు దాఖలా నికర లాభము రు.33,53,43,396.14లను బ్యాంకు బైలా నెం. 19 సహకార సంఘముల చట్టము మరియు రూల్స్ ననుసరించి ఈ దిగువ విధముగా పంపిణీ చేయుట గురించి.

**తీర్మానము నెం. 3:-**

2022-23 సం॥నకు ఆడిట్ రిపోర్టు దాఖలా నికర లాభము రు.33,53,43,396.14 పైసలను బ్యాంకు బైలా నెం.19 సహకార సంఘముల చట్టము మరియు రూల్స్ అనుసరించి ఈ దిగువ చూపిన విధముగా పంపిణీ చేయుటకు ఆమోదించుచూ తీర్మానించడమైనది.

| | | (రు.లలో) |
|---|---|---|
| 1. రిజర్వు ఫండ్ | 60% | 20,12,06,037.68 |
| 2. రిస్క్ ఫండ్ | 5% | 1,67,67,169.81 |
| 3. ఇన్వెస్ట్‌మెంటు ఫ్లక్చుయేషన్ ఫండ్ | 5% | 1,67,67,169.81 |
| 4. డివిడెండ్ ఈక్వలైజేషన్ ఫండ్ | 15% | 5,03,01,509.42 |
| 5. కామన్ గుడ్ ఫండ్ | 5% | 1,67,67,169.81 |
| 6. బిల్డింగ్ ఫండ్ | 10% | 3,35,34,339.61 |
| మొత్తము | | 33,53,43,396.14 |

విషయము నెం. 4 :-

2022-23 ఆర్థిక సం॥నకు ఆమోదము పొందిన బడ్జెట్‌ను మించి ఈ దిగువ పేర్కొనబడిన పద్దులలో ఎక్కువ ఖర్చు అయినది. కనుక పెరిగిన బడ్జెట్‌ను రాటిఫై చేయుట కొరకు.

తీర్మానము నెం. 4:-

ప్రతిపాదించిన విధముగా 2022-23 ఆర్థిక సం॥నకు 6 ఐటములకు సంబంధించి బడ్జెటును మించి అయిన ఖర్చు రు.628.84 లక్షలను రాటిఫై చేయుచూ తీర్మానించడమైనది.

విషయము నెం. 5 :-

జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల్లో పనిచేయుచున్న జనరల్ మేనేజరు మరియు డిప్యూటీ జనరల్ మేనేజర్ల కేడరు నందు ఇంటర్ డిసిసిబి ట్రాన్స్‌ఫర్స్ అమలుపరచుటకు గాను ఆప్కాబ్ వారిచే ఇంటర్ డిసిసిబి ట్రాన్స్‌ఫర్ పాలసీ విధి విధానములు తయారుచేయబడి ఆమోదము నిమిత్తము డిసిసిబి పాలకవర్గం మరియు జనరల్ బాడీల నందు ప్రవేశపెట్టవలసినదిగా తెలుపగా అటుల ప్రవేశపెట్టుట గురించి.

తీర్మానము నెం. 5:-

ప్రతిపాదిత విషయమును కూలంకషంగా చర్చించిన తదుపరి ఆప్కాబ్ వారు పంపిన ఇంటర్ డిసిసిబి ట్రాన్స్‌ఫర్ పాలసీనీ ఆమోదించుచూ సదరు విషయము నందు గౌ॥ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చియున్నందున, వారి తుది తీర్పు వెలువడిన అనంతరం తదనుగుణంగా వ్యవహరించుటకు బ్యాంకు ఛైర్‌పర్సన్ గారిని అనుమతించుచూ తీర్మానించడమైనది.

విషయము నెం. 6:-

మన బ్యాంకు పొన్నూరు బ్రాంచి నందు జరిగియున్న బంగారు ఆభరణముల నందు జరిగిన ఋణాల అవకతవకలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు సహకార శాఖ ద్వారా సెక్షన్ 52 ఎపిసియస్ యాక్టు, 1964 ప్రకారం జరిగియున్న ఇన్‌స్పెక్షన్ రిపోర్టు పై గౌ॥ గుంటూరు జిల్లా కలెక్టరు మరియు మాజిస్ట్రేట్ గారు ఆర్‌సి నెం. 3503 / 2019-సి1, తేదీ. 22.05.2023గా గల రివ్యూ ఉత్తర్వులను పరిశీలించుట మరియు తదుపరి చర్యలకై తగు ఆదేశములు ఇచ్చుట గురించి.

తీర్మానము నెం. 6:-

ప్రతిపాదిత విషయమును కూలంకషంగా చర్చించడమైనది. సదరు విషయము నందు గౌ॥ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చియున్నందున, వారి తుది తీర్పు వెలువడిన అనంతరం తదనుగుణంగా వ్యవహరించుటకు బ్యాంకు ఛైర్‌పర్సన్ గారిని అనుమతించుచూ తీర్మానించడమైనది.

## విషయము నెం. 7:-

అమలోర్‌పావనాథన్ కమిటీ రికమండేషన్స్‌ను అమలుపరచుటలో భాగంగా బ్యాంకు యొక్క సిబ్బంది సంఖ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి హైలెవల్ కమిటీ వారి 2వ మీటింగ్ 2022-23 యొక్క సమావేశము నందు ఆమోదించబడిన విషయములపై తీసుకొనవలసిన చర్యలు నిమిత్తము తగు ఆదేశములు కోరుట గురించి.

## తీర్మానము నెం. 7:-

విషయమును కూలంకషముగా పరిశీలించిన పిదప అమలోర్‌పావనాథన్ కమిటీ సూచనలు, బ్యాంకు నందు ఉన్న ప్రస్తుత వ్యాపార పరిమాణము, మార్కెట్లో నెలకొనియున్న పోటీ తత్వ వాతావరణము, రాష్ట్ర ప్రభుత్వం వారు గావించిన నూతన జిల్లాలలో సమగ్ర కార్యాచరణ మరియూ పర్యవేక్షణ ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకొని, అదేవిధంగా బ్యాంకు నందు 15 సెక్షన్ల ద్వారా కార్యనిర్వహణ జరుగుతూ ఉన్నందున ప్రతి సెక్షన్‌కు ఒక ఎజియం సెక్షన్ హెడ్‌గా ఉండవలెను. కావున ప్రతి మూడు సెక్షన్లకు ఒక డిజియం కార్యనిర్వహణ మరియు సమీక్షణాధికారిగా మరియు ఒక జియం కార్యనిర్వహణ, సమీక్ష మరియు పర్యవేక్షణ అధికారిగా బాధ్యతలు నిర్వర్తించవలసిన ఆవశ్యకత ఉండియున్నందున అమలోర్‌పావనాథన్ కమిటీ రికమండేషన్స్ ప్రకారము అర్హమైన మరియు హెచ్‌యల్‌సి వారి ఆమోదము కొరకు పంపబడిన ఛీఫ్ జనరల్ మేనేజరు (సిజియం) - 2, జనరల్ మేనేజరు (డిజియం) - 5, డిప్యూటీ జనరల్ మేనేజరు (డిజియం) - 5 మరియు అసిస్టెంట్ జనరల్ మేనేజరు (ఎజియం) -15 పోస్టులను అమలుచేయుటకు ఆమోదించుచూ, ఈ పోస్టులకు హెచ్‌యల్‌సి వారి నుండి ఆమోదము లభించిన పోస్టుల సంఖ్య 8లో 5 జియంలు, 3 డిజియంలు రెగ్యులర్ ప్రాతిపదికన, హెచ్‌యల్‌సి వారి ఆమోదము లభించని రెండు డిజియం పోస్టులను అర్హులైన వారితో ఇన్‌చార్జి ప్రాతిపదికన పదోన్నతులు కల్పించుటకై ఆమోదించడమైనది. ఈ పోస్టుల అనుమతి కొరకు తదుపరి హెచ్‌యల్‌సి సమావేశములో ప్రవేశపెట్టుటకై ఆప్కాబ్ వారికి ప్రతిపాదనలు పంపుటకు అనుమతించడమైనది. అటులనే హెచ్‌యల్‌సి వారి నుండి ఆమోదము లభించిన ఇతర కేడర్లు అనగా ఛీఫ్ మేనేజరు - 42, మేనేజర్లు - 74, అసిస్టెంట్ మేనేజర్లు - 165, స్టాఫ్ అసిస్టెంట్లు - 197, మెసెంజర్లు (సబ్‌స్టాఫ్) - 94ను ఆమోదించుచూ తదనుగుణంగా ఉత్పన్నమగు ఖాళీలను ప్రస్తుతం అమలులో ఉన్న సిబ్బంది సర్వీసు నిబంధనల ప్రకారం భర్తీ చేయుటకు బ్యాంకు ఛైర్‌పర్సన్ గారికి అధికారము ఇచ్చుచూ ఏకగ్రీవంగా తీర్మానించడమైనది.